రేపు ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రారంభం

- హాజరుకానున్న మంత్రులు దామోదర రాజనర్సింహ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి
- ప్రారంభ ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే దొంతి, కలెక్టర్ సత్య శారద

03

www.aksharadarbar.com
బుధవారం 18, సెప్టెంబర్ 2024
అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక వరంగల్ | సంపుటి :02 | సంచిక :192 | పేజీలు : 05 | వెల : 05

కాటారం మినీ స్టేడియం

ఏమైందీ..!!

- కాటారం మినీ స్టేడియానికి గ్రహణం
- అప్పుడున్న చలనం ఇప్పుడేమైందీ
- మినీ స్టేడియానికి మెనీ ప్రాబ్లమ్స్
- కలెక్టర్లు మారినా కలగానే మినీ స్టేడియం

04

కాటారం.. ఐదు మండలాలకు హెడ్ క్వార్టర్ గా ఉండి అప్‌గ్రేడ్ సిటీగా పిలవబడుతున్న స్థానికుల ఆశా నగరం. అలాంటి ఆశా నగరమనుకునే కాటారంలో నిరాశజనకమైన పరిస్థితులు ప్రజలకు ఎదురవుతున్నాయి. కాటారంలో ఎందుకు సెటిలయ్యామా కనీసం వాకింగ్ చేయడానికి కూడా స్థలం లేని దుస్థితా అంటూ సెటిలర్స్ ఆవేదన వ్యక్తం చేస్తున్న పరిస్థితులు. సెటిలర్స్ మాట అటుంచితే స్థానికులమని జీవించే జనం మాత్రం నిస్సుగ్గుగా మా ఊరిలో కనీసం గ్రౌండ్ కూడా లేదని చెప్పుకోలేని వ్యవహారం నెలకొంది. కాటారం అనేది పేరుకే ఊరని లోన ఊరు దిబ్బని చెప్పుకుంటూ పలువురు చెవులు కొరుక్కుంటున్న సందర్భాలు మమేకవ్వగా ఈ మాటలకు కారణం లేకపోలేదు. కాటారంలోని ప్రధాన సమస్యగా భావిస్తున్న జనం వాకింగ్ చేద్దామంటే కనీసం గ్రౌండే లేదా అనీ చర్చించుకుంటున్నారు. -అక్షర దర్బార్, కాటారం

- ఇప్పటికీ సీఎంఆర్ చేయాల్సి ఉన్న పలువురు రైస్ మిల్లర్లు
- గడువు సమీపిస్తుండడంతో సర్కార్ దృష్టి
- ఈ నేపథ్యంలో రైస్ మిల్లర్లతో అధికారుల భేటీలు

అక్రమార్జనే లక్ష్యంగా ముందుకు వెళ్తున్న హనుమకొండ జిల్లాలోని ఓ ఉన్నతాధికారి ఎక్కడా తగ్గేదేలే అనే రీతిలో వ్యవహరిస్తున్నారు. ఇటీవలికాలంగా ఈ జిల్లాలోని కొన్ని రైస్ మిల్లుల్లో జరిగిన ఫిజికల్ వెరిఫికేషన్ (పీవీ) ద్వారా ధాన్యం నిలువల్లో తేడా వచ్చిన రైస్ మిల్లుల నిర్వాహకుల నుంచి, అంతకుముందు గత రబీ సీజన్ లో కస్టమ్ మిల్లింగ్ రైస్ (సీఎంఆర్) కోసం ధాన్యం కేటాయింపుల సమయంలోనూ రైస్ మిల్లర్ల నుంచి డబ్బు వసూళ్లకు పాల్పడిన ఆయన తాజాగా రైస్ మిల్లర్లకు ఓ బంపర్ ఆఫర్ ఇచ్చినట్లు తెలిసింది. గత ఖరీఫ్ సీజన్ ధాన్యం ధాన్యానికి సంబంధించిన సీఎంఆర్ ను డెలివరీ చేయాల్సిన గడువు సమీపించిన దృష్ట్యా సదరు ఉన్నతాధికారి మార్కెట్ లో దొరుకుతున్న ప్రజా పంపిణీ వ్యవస్థ (పీడీఎస్) రైస్ అంశాన్ని రైస్ మిల్లర్ల వద్ద ప్రస్తావించినట్లు సమాచారం. దీంతో ప్రభుత్వం గత ఖరీఫ్ ఖరీఫ్ సీజన్ లో కేటాయించిన ధాన్యాన్ని మార్కెట్ కు తరలించి క్యాష్ చేసుకున్న రైస్ మిల్లర్లు పీడీఎస్ రైస్ ను సమకూర్చుకోవడం ద్వారా సీఎంఆర్ డెలివరీ చేసే దిశగా అడుగులు వేస్తున్నట్లు సమాచారం. ఈ నేపథ్యంలో పీడీఎస్ రైస్ మార్కెట్ కు తరలిపోవటాన్ని అడ్డుకోవాల్సిన ఉన్నతాధికారి అదే పీడీఎస్ రైస్ రీసైకిలింగ్ ను ప్రోత్సహించేలా కొందరు రైస్ మిల్లర్ల వద్ద వ్యాఖ్యానించటం జిల్లాలో చర్చనీయాంశమైంది.
–అక్షరదర్బార్, నిఘావిభాగం

- హనుమకొండ జిల్లాలోని కొందరు మిల్లర్లకు బంపర్ ఆఫర్
- రీసైక్లింగ్ ను ప్రోత్సహించేలా పీడీఎస్ రైస్ అంశాన్ని ప్రస్తావించిన ఓ ఉన్నతాధికారి

02

తగ్గేదేలే!

సమీపించిన గత ఖరీఫ్ సీజన్ ధాన్యం సీఎంఆర్ డెలివరీ గడువు

వయోవృద్ధుల వార్డుకు ఓపీ యూనిట్

- పీఎంఎస్ ఎస్ పైకి వయోవృద్ధుల వార్డు
- జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద
- ఎంజీఎం ఆసుపత్రి హెచ్ఓడీలతో సమీక్ష

04

జమిలి ఎన్నికలకు కేంద్ర కేబినెట్ ఆమోదం

- కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవి వెల్లడి
- శీతాకాల సమావేశాల్లో బిల్లు ప్రవేశపెట్టే ఛాన్స్

05

ఓరుగల్లులో టీపీసీసీ చీఫ్ పర్యటన

02

- భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న మహేష్ కుమార్ గౌడ్
- అంబేడ్కర్ సెంటర్ వద్ద పార్టీ నిరసన కార్యక్రమానికి హాజరు

- సమీపించిన గత ఖరీఫ్ సీజన్ ధాన్యం సీఎంఆర్ డెలివరీ గడువు
- ఇప్పటికీ సీఎంఆర్ డెలివరీ చేయాల్సి ఉన్న పలువురు రైస్ మిల్లర్లు
- గడువు సమీపించినందున సీఎంఆర్ డెలివరీపై సర్కార్ దృష్టి
- ఈ నేపథ్యంలో రైస్ మిల్లర్లతో అధికారుల భేటీలు
- హనుమకొండ జిల్లాలోని కొందరు రైస్ మిల్లర్లకు బంపర్ ఆఫర్
- రీసైక్లింగ్ ను ప్రోత్సహించేలా పీడీఎస్ రైస్ అంశాన్ని ప్రస్తావించిన ఓ ఉన్నతాధికారి

తగ్గేదేలే!

అక్షరదర్బార్, నిఘావిభాగం :

అక్రమార్జనే లక్ష్యంగా ముందుకు వెళ్తున్న హనుమకొండ జిల్లాలోని ఓ ఉన్నతాధికారి ఎక్కడా తగ్గేదేలే అనే రీతిలో వ్యవహరిస్తున్నారు. ఇటీవలికాలంగా ఈ జిల్లాలోని కొన్ని రైస్ మిల్లుల్లో జరిగిన ఫిజికల్ వెరిఫికేషన్ (పీవీ) ద్వారా ధాన్యం నిలువల్లో తేడా వచ్చిన రైస్ మిల్లుల నిర్వాహకుల నుంచి, అంతకుముందు గత రబీ సీజన్ లో కస్టమ్ మిల్లింగ్ రైస్ (సీఎంఆర్) కోసం ధాన్యం కేటాయింపుల సమయంలోనూ రైస్ మిల్లర్ల నుంచి డబ్బు వసూళ్లకు పాల్పడిన ఆయన తాజాగా రైస్ మిల్లర్లకు ఓ బంపర్ ఆఫర్ ఇచ్చినట్లు తెలిసింది. గత ఖరీఫ్ సీజన్ ధాన్యం ధాన్యానికి సంబంధించిన సీఎంఆర్ ను డెలివరీ చేయాల్సిన గడువు సమీపించిన దృష్ట్యా సదరు ఉన్నతాధికారి మార్కెట్ లో దొరుకుతున్న ప్రజా పంపిణీ వ్యవస్థ (పీడీఎస్) రైస్ అంశాన్ని రైస్ మిల్లర్ల వద్ద ప్రస్తావించినట్లు సమాచారం. దీంతో ప్రభుత్వం గత ఖరీఫ్ ఖరీఫ్ సీజన్ లో కేటాయించిన ధాన్యాన్ని మార్కెట్ కు తరలించి క్యాష్ చేసుకున్న రైస్ మిల్లర్లు పీడీఎస్ రైస్ ను సమకూర్చుకోవడం ద్వారా సీఎంఆర్ డెలివరీ చేసే దిశగా అడుగులు వేస్తున్నట్లు సమాచారం. ఈ నేపథ్యంలో పీడీఎస్ రైస్ మార్కెట్ కు తరలిపోవటాన్ని అడ్డుకోవాల్సిన ఉన్నతాధికారి అదే పీడీఎస్ రైస్ రీసైకిలింగ్ ను ప్రోత్సహించేలా కొందరు రైస్ మిల్లర్ల వద్ద వ్యాఖ్యానించటం జిల్లాలో చర్చనీయాంశమైంది.

- డెడ్ లైన్ 30వ తేదీ

గత ఖరీఫ్ సీజన్ ధాన్యం పొందిన రైస్ మిల్లర్లకు సీఎంఆర్ వంద శాతం డెలివరీ చేయడానికి ప్రభుత్వం ఈ నెల 30వ తేదీ డెడ్ లైన్ పెట్టింది. తుది గడువు మరో 12 రోజులే ఉన్నప్పటికీ హనుమకొండ జిల్లాలో పలువురు రైస్ మిల్లర్లు సీఎంఆర్ డెలివరీ లక్ష్యానికి దూరంగా ఉన్నారు. నిర్దేశిత టార్గెట్ ప్రకారం సీఎంఆర్ డెలివరీ చేయలేదు. కొందరు రైస్ మిల్లర్లు తాము డెలివరీ చేయాల్సిన ఖరీఫ్ ధాన్యం సీఎంఆర్ టార్గెట్ లో ఇంకా పాతిక శాతానికి పైగా డెలివరీ చేయాల్సి ఉన్నట్లు తెలిసింది. దీంతో కొద్ది రోజుల నుంచి సీఎంఆర్ డెలివరీలో వెనుకబడి ఉన్న జిల్లాలోని రైస్ మిల్లుల్లో పౌరసరఫరాల శాఖ అధికారులు ఫిజికల్ వెరిఫికేషన్ జరిపారు. ఈ క్రమంలో ధాన్యం నిల్వల్లో తేడా ఉన్న మిల్లుల నిర్వాహకుల నుంచి ఓ ఉన్నతాధికారితో పాటు పౌరసరఫరాల శాఖలోని కొందరు అధికారులు క్యాష్ కలెక్షన్ చేశారనే ఆరోపణలు వినపడ్డాయి. ఈ అంశంపై ప్రభుత్వ నిఘా విభాగాలు ఆరా తీస్తుండగా మరెన్నో ఆసక్తికర విషయాలు తెరపైకి వచ్చాయి. గత రబీ సీజన్ లో రైస్ మిల్లులకు ధాన్యం కేటాయింపుల సమయంలో కూడా ఆ ఉన్నతాధికారితో పాటు పౌరసరఫరాల శాఖలోని అధికారులు కొంత డబ్బు వసూలు చేసినట్లు వెలుగులోకి వచ్చిందని సమాచారం. తాజాగా సీఎంఆర్ డెలివరీపై నజర్ పెట్టిన అధికారులు సీఎంఆర్ బకాయిపడిన రైస్ మిల్లర్లతో కొద్ది రోజుల నుంచి భేటీ అవుతున్నారు. ఇందులో భాగంగా నిన్న హనుమకొండ జిల్లాలోని కొందరు రైస్ మిల్లర్లతో భేటీ అయిన అధికారుల్లో ఓ ఉన్నతాధికారి మాట్లాడుతూ మార్కెట్ లో దొరుకుతున్న పీడీఎస్ అంశాన్ని ప్రస్తావించినట్లు తెలిసింది. దీంతో ప్రభుత్వం కేటాయించిన ధాన్యాన్ని మార్కెట్ కు తరలించి విక్రయించిన రైస్ మిల్లర్లకు సదరు ఉన్నతాధికారి పీడీఎస్ రైస్ రీసైకిలింగ్ ద్వారా సీఎంఆర్ డెలివరీని వంద శాతం పూర్తి చేయాలని చెప్పినట్లయిందని రైస్ ఇండస్ట్రీస్ లో టాక్ మొదలైంది.

జానీ మాస్టర్ ది లవ్ జిహాద్ కేసు

- హిందూ అమ్మాయిని ట్రాప్ చేశారు
- మైనర్ గా ఉన్నప్పటి నుంచి వేధింపులు
- ఎఫ్ఐఆర్ నమోదు చేసినా చర్యలేవీ
- నిందితుడిని కఠినంగా శిక్షించాలి
- బీజేపీ మహిళా మోర్చా నేతల డిమాండ్

అక్షర దర్బార్, హైదరాబాద్ : తెలుగు సినీ పరిశ్రమలో ఓ యువతి (అసిస్టెంట్ కొరియోగరాఫర్)పై డ్యాన్స్ మాస్టర్ షేక్ జానీ బాషా (జానీ మాస్టర్) లైంగిక వేధింపుల ఘటనను తీవ్రమైన చర్యగా భావిస్తున్నామని, ఇది లవ్ జిహాద్ కేసు అని బీజేపీ మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు శిల్పారెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. నాంపల్లి బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో బుధవారం ఆమె మీడియాతో మాట్లాడారు. ఓ యువతిని ఐదేళ్ల పాటు నరకం చూపించడంతో పాటు, వేధింపులు, దాడులకు పాల్పడటం, మతం మారాలంటూ ఒత్తిళ్లకు గురిచేయడాన్ని ఆమె ఖండించారు. ఇది లవ్ జిహాద్ కేసు అని, హిందూ అమ్మాయిని ట్రాప్ చేసినట్లు స్పష్టంగా ఎఫ్ఐఆర్ లో నమోదు చేసినప్పటికీ కేసును నీరుగార్చేందుకు నిందితుడిపై పనికిరాని కేసులు పెట్టడం ఏంటని ఆమె ప్రశ్నించారు. ఇంతవరకు నిందితుడిని అరెస్టు చేయకపోవడం దుర్మార్గమని శిల్పారెడ్డి మండిపడ్డారు. ఈ ఘటనకు కొందరు సినీ ఇండస్ట్రీ పెద్దలతో పాటు అధికార పార్టీ నాయకుల అండదండలు ఉన్నట్లు ఆరోపణలు వస్తున్నాయన్నారు. రాష్ట్రంలో ఇప్పటికే మహిళలపై అత్యాచారాలు, హిందూ మహిళలను మతం మార్చి లైంగికంగా వేధించే ఘటనలు తీవ్రమైనా.. రాష్ట్ర ప్రభుత్వం చీమకుట్టినట్లు కూడా వ్యవహరించకపోవడం సిగ్గుచేటని ధ్వజమెత్తారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించాయని ఫైరయ్యారు. దీనికి హోంశాఖ మంత్రి బాధ్యతలను కూడా మోస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి బాధ్యత వహించాలని శిల్పారెడ్డి డిమాండ్ చేశారు. అసిస్టెంట్ కొరియోగ్రాఫర్ పై వేధింపులకు, లవ్ జిహాదీ చర్యలకు పాల్పడిన షేక్ జానీకి ఎంతో నేరచరిత్ర ఉందని, పోలీస్ యంత్రాగం ఎవరి ఒత్తిళ్లకు తలొగ్గకుండా ఈ కేసును విచారణ జరిపి నిందితుడిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు. లేదంటే బాధిత మహిళలకు న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామని శిల్పారెడ్డి హెచ్చరించారు.

ఓరుగల్లులో పర్యటించిన టీపీసీసీ చీఫ్

- భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న మహేష్ కుమార్ గౌడ్
- అంబేద్కర్ సెంటర్ వద్ద పార్టీ నిరసన కార్యక్రమానికి హాజరు

అక్షరదర్బార్, హనుమకొండ: తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ టిపిసిసి అధ్యక్షుడిగా కొద్ది రోజుల క్రితం నియమితులైన బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ బుధవారం వరంగల్ నగరానికి వచ్చారు. టిపిసిసి అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత తొలిసారి ఇక్కడకు వచ్చిన ఆయనకు కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నేతలు, కార్యకర్తలు నుంచి ఘన స్వాగతం లభించింది. మహేష్ కుమార్ గౌడ్ వరంగల్ లోని భద్రకాళి ఆలయాన్ని సందర్శించి అమ్మవారిని దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వరంగల్ జిల్లా గీసుకొండ మండలంలోని ఊకల్ చేరుకొని నాగమయ్య టెంపుల్ లో శ్రీ నాగేంద్ర స్వామిని దర్శించుకున్నారు. తర్వాత హనుమకొండలో అంబేద్కర్ సెంటర్ వద్ద జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, వరంగల్ పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన నిరసన కార్యక్రమంలో మహేష్ కుమార్ గౌడ్ పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీపై బీజేపీ నేతల వివాదాస్పద వ్యాఖ్యలకు నిరసనగా ఏఐసీసీ, టీపీసీసీ ఆదేశాల మేరకు జరిగిన ఈ నిరసన కార్యక్రమంలో మహేష్ కుమార్ గౌడ్ తో పాటు మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, కేఆర్ నాగరాజు, గండ్ర సత్యనారాయణరావు, రేవూరి ప్రకాష్ రెడ్డి, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, వరంగల్ ఎంపీ కడియం కావ్య, నగర మేయర్ గుండు సుధారాణి, కాంగ్రెస్ పార్టీ నేతలు దొమ్మాటి సాంబయ్య, ఎర్రబెల్లి స్వర్ణ, జివిఎస్ శ్రీనివాసచారి, తోట వెంకటేశ్వర్లు, రవి యాదవ్ తో పాటు కాంగ్రెస్ పార్టీ నేతలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

స్వాగతం పలుకుతున్న కాంగ్రెస్ నాయకులు

నిరసన కార్యక్రమంలో పాల్గొన్న టీపీసీసీ చీఫ్

భద్రకాళి ఆలయంలో టీపీసీసీ చీఫ్, మంత్రి పూజలు

మెడికల్ కళాశాలకు ఓంకార్ పేరు పెట్టాలి

- ఎంసీపీఐ(యూ) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్
- నర్సంపేటలో కాగడాల ప్రదర్శన

అక్షర దర్బార్, నర్సంపేట : నర్సంపేట మెడికల్ కళాశాలకు రైతాంగ సాయుధ పోరాట యోధుడు మద్దికాయల ఓంకార్ పేరు పెట్టాలని ఎంసీపీఐ(యూ) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ డిమాండ్ చేశారు. బుధవారం ఎంసీపీఐ(యూ) ఆధ్వర్యంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట అమరవీరులను స్మరిస్తూ కాగడాలు, కొవ్వొత్తులతో నర్సంపేట పట్టణంలో ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఓంకార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం రమేష్ మాట్లాడుతూ నర్సంపేటలో నిర్మించిన మెడికల్ కళాశాలకు కామ్రేడ్ మద్దికాయల ఓంకార్ పేరును పెట్టాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు వంగల రాగసుధ డివిజన్ కార్యదర్శి మహమ్మద్ రాజా సాహెబ్ సహాయ కార్యదర్శి కొత్తకొండ రాజమౌళి, జిల్లా కమిటీ సభ్యులు కేశెట్టి సదానందం, కలకొట్ల యాదగిరి, జన్ను రమేష్, నాయకులు హనుమాన్ల రమేష్, గజవెల్లి జగపతి రవి, జన్ను జమున, గద్దం స్వరూప పాల్గొన్నారు.

నర్సంపేటలో కాగడాల ప్రదర్శన నిర్వహిస్తున్న ఎంసీపీఐ(యూ)నాయకులు

మాట్లాడుతున్న కామెర గట్టయ్య

సింగరేణి లాభాలను వెంటనే ప్రకటించాలి

సింగరేణి ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కామెర గట్టయ్య

అక్షర దర్బార్, భూపాలపల్లి: సింగరేణి సంస్థకు 2022–23లో వచ్చిన లాభాలను వెంటనే ప్రకటించాలని, 40 శాతం నికర లాభాల నుండి కార్మికులకు పంచాలని తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం డిమాండ్ చేస్తోంది. బుధవారం భూపాలపల్లి పట్టణంలోని భాతాల రాజన్న భవన్ లో నామాల శ్రీనివాస్ ఆధ్వరంలో జరిగిన సమావేశంలో సంఘం రాష్ట్ర అధ్యక్షులు కామెర గట్టయ్య మాట్లాడుతూ.. సింగరేణి యాజమాన్యం గతేడాది ఆర్జించిన లాభాల నుండి 40 శాతం లాభాల వాటాను తక్షణం ప్రకటించాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ కార్మికులకు లాభాల వాటా చెల్లించాలని కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నీరెటి రాజన్న, ఉపాధ్యక్షులు జైపాల్ సింగ్, నాయకులు కాసర్ల ప్రసాద్ రెడ్డి, జనార్ధన్, ఎర్వేటి శ్రీధర్, రాళ్ల బండి బాబు, చారువాక, ఎస్కే సాజిద్, జయశంకర్, కలకోటి లింగయ్య, కే మధుకర్, విజయ్ పాల్గొన్నారు.

వ్యాసరచన పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

ప్రభుత్వ పాఠశాలలో వ్యాసరచన పోటీలు

అక్షర దర్బార్,మహాదేవపూర్ : స్వచ్ఛ హి సేవ కార్యక్రమంలో భాగంగా బుధవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. మహాదేవపూర్ గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కల్పన, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

తన్వీర్ సింగ్ పై చర్యలు తీసుకోవాలి

కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఇస్లావత్ దేవన్

అక్షర దర్బార్,భూపాలపల్లి: ఏఐసీసీ అగ్ర నాయకులు, లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు ఎంపీ రాహుల్ గాంధీపై బీజేపీ నేత తన్విందర్ చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా భూపాలపల్లి పట్టణ అధ్యక్షులు ఇస్లావత్ దేవన్ ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద తన్విందర్ సింగ్ దిష్టి బొమ్మను కాంగ్రెస్ నాయకులు దహనం చేశారు. ఈ సందర్భంగా ఇస్లావత్ దేవన్ మాట్లాడుతూ.. రాహుల్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన తన్వీందర్ సింగ్ పై బీజేపీ అధిష్టానం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పట్టణ కమిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజేందర్, సీనియర్ నాయకులు చల్లూరి సమ్మయ్య, బుర్ర కొమురయ్య, సాంబమూర్తి, విన్నపురెడ్డి మహేష్ రెడ్డి, కౌన్సిలర్ దాట్ల శ్రీనివాస్, పొనగంటి శ్రీనివాస్, కంచర్ల సదానం దం, రమణా చారి, హఫీజ్, గోమాస భూమయ్య, లక్ష్మారెడ్డి, సమ్మయ్య, కుమార్, శ్రీనివాస్, ప్రవీణ్ పాల్గొన్నారు.

నినాదాలు చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

ఫీల్డ్ అసిస్టెంట్ రమేష్ కుటుంబాన్ని ఆదుకుంటాం

మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

అక్షర దర్బార్,తొర్రూరు: మండలంలోని కంఠాయపాలెం గ్రామానికి చెందిన ఫీల్డ్ అసిస్టెంట్ రమేష్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించారు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు బుధవారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ.. రమేష్ కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. తొర్రూరు మున్సిపాలిటీకి డంపింగ్ యార్డు లేక రోడ్లపైనే చెత్త వేయడంతో కంఠాయపాలెం గ్రామానికి వెళ్లాలంటే చాలా ఇబ్బందులు పడుతున్నారని గ్రామస్తులు మాజీ మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ తూర్పాటి చిన్న అంజయ్య, మాజీ ఉపసర్పంచ్ గజ్జి రామ్మూర్తి, నలమాస ప్రమోద్, మహంకాళి భూపతి, నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

పరామర్శిస్తున్న మాజీమంత్రి ఎర్రబెల్లి

రేపు మెడికల్ కళాశాల ప్రారంభం

- హాజరుకానున్న మంత్రులు దామోదర రాజనర్సింహ, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి
- ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే దొంతి, కలెక్టర్ సత్య శారద

అక్షర దర్బార్, నర్సంపేట : నర్సంపేట పట్టణంలో నూతనంగా నిర్మించిన జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి వైద్య కళాశాలను రేపు ప్రారంభించనున్నట్లు ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి తెలిపారు. ముఖ్య అతిథులుగా వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హాజరు కానున్నారని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి, కలెక్టర్ సత్య శారదా దేవితో కలిసి ప్రారంభ ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఈ ఏడాది కౌన్సిలింగులో 50 మంది వైద్య విద్యార్థులకు సరిపడే విధంగా కళాశాలలో సదుపాయాలను కల్పించినట్లు తెలిపారు. ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే దొంతి, కలెక్టర్

లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలి

జిల్లా న్యాయసేవాధికార సంస్థ చైర్మన్ నారాయణ బాబు

అక్షర దర్బార్,భూపాలపల్లి: ఈనెల 20న భూపాలపల్లి జిల్లా కోర్టు ప్రాంగణంలో నిర్వహించనున్న జాతీయ లోక్ అధాలత్ ను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయసేవాధికార సంస్థ చైర్మన్ నారాయణ బాబు తెలిపారు. ఈ మేరకు బుధవారం ఆయన మాట్లాడుతూ.. ప్రజలు ద్వేష భావాలను తగ్గించుకొని రాజి మార్గాన్ని అలవర్చుకోవాలని కోరారు. రాజీమార్గంతో విలువైన సమయం, డబ్బు ఆదా అవుతుందని అన్నారు. చిన్న చిన్న సమస్యలకు పంతాలకు పోయి కేసుల్లో ఇరికి పోలీసు స్టేషన్లు, కోర్టులకు ఎక్కితే నష్టమే తప్ప లాభం ఉండదని సూచించారు. వివిధ కేసుల్లోని కక్షిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జడ్జి కోరారు.

లడ్డూను దక్కించుకున్న బొట్టు రమేష్ దంపతులు

అక్షర దర్బార్,కేసముద్రం : కేసముద్రం మండలం రంగాపురం గ్రామంలో నాయక్ యూత్ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన బొజ్జ గణపయ్యకు బొట్టు రమేష్ సరోజ దంపతులు బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా బొజ్జ గణపయ్య చేతిలో 11 రోజులు నియమ నిష్టలతో ఉంచిన లడ్డూ రంగాపురం గ్రామంలోనే మొట్ట మొదటిసారిగా వేలం పాటలో అత్యధిక ధర పలికి రూ.15 వేల 116కు లడ్డూను దక్కించుకున్నారు.

పూజలు చేస్తున్న రమేష్, సరోజ దంపతులు

అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక

- మినీ స్టేడియానికి గ్రహణం
- అప్పుడున్న చలనం ఇప్పుడేమైంది
- మినీ స్టేడియానికి మెనీ ప్లాబ్లమ్స్
- కలెక్టర్లు మారినా పూర్తికాని నిర్మాణం

కలగానే కాటారం మినీ స్టేడియం!

కాటారంలో నిరాశాకరమైన పరిస్థితులు ప్రజలకు ఎదురవుతున్నాయి.కాటారంలో ఎందుకు సెటిలయ్యామా కనీసం వాకింగ్ చేయడానికి కూడా స్థలం లేని దుస్థితా అంటూ సెటిలర్స్ ఆవేదన వ్యక్తం చేస్తున్న పరిస్థితులు.సెటిలర్స్ మాట పక్కన పెట్టి అంటుంచితే స్థానికులని జీవించే జనం మాత్రం నిస్సగ్గుగా మా ఊళ్ళో కనీసం గ్రౌండ్ కూడా లేదని చెప్పుకోలేని వ్యవహారం నెలకొంది. కాటారం అనేది పేరుకే ఊరని లోన ఊరు దిబ్బని చెప్పుకుంటూ పలువురు చెవులు కొరుక్కుంటున్న సందర్భాలు మమేకవ్వగా ఈ మాటలకు కారణం లేకపోలేదు. కాటారంలోని ప్రధాన సమస్యగా భావిస్తున్న జనం వాకింగ్ చేద్దామంటే కనీసం గ్రౌండే లేదా అనీ చర్చించుకుంటున్నారు.గతంలో గ్రౌండ్ కోసం కాటారం మండల కేంద్ర గ్రామస్తుంతా గొంతెత్తగా ప్రస్తుతం మౌనం పాటిం మినీ స్టేడియం పట్ల మిన్నకుండిపోవడంపై కాటారం గ్రామస్తులకు పలు అనుమానాలు రేకెత్తితున్నాయి.

మినీ స్టేడియం.. మెనీ ప్రాబ్లెమ్స్

మినీ స్టేడియం అని పేరు పెట్టుకుని సంవత్సరాలు గడుస్తున్నా స్టేడియం కాదు కదా కనీసం ఆవైపు కన్నెత్తి చూసిన నాథుడే లేదని కాటారం సమాజం చర్చించుకుంటున్నది .సోషల్ మీడియా వేదికగా మేం ఇది చేస్తం..అది చేస్తం..అని ప్రగల్భాలు పలకడమే తప్పా మిని స్టేడియం కోసం ఎవరూ ఏం చేసిందేమి లేదంటూ కాటారం ప్రజలు కోడై కూస్తున్నారు.మినీ స్టేడియం కావడానికి మెనీ ప్రాబ్లెమ్స్గా పరిస్థితులు మారాయని మనమే స్వచ్ఛందంగా ఉద్యమించాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయంటూ కాటారం జనం బాహాటంగానే గొంతెత్తుకుంటున్నారు.కాటారం మండలకేంద్రం లో తిమ్మన్నకుంట చెరువు శిఖం భూమి 5 ఎకరాల 24 గుంటల స్థలంగా ఉండేది.అయితే ఆ చెరువు కాస్తా ప్రకృతి పర్యావసనాల కారణంగా క్రమేపీ తగ్గుతూ వచ్చింది.దీంతో అప్పటి కాటారం ప్రజానికం మినీ స్టేడియంగా ఏర్పాటుచేయాలని అంతా ఏకమయ్యారు..దీంతో మినీ స్టేడియం ప్రతిపాదనలను జిల్లా అధికారుల ముందు అనేకసార్లు తీసుకొచ్చినా ఫలితం మాత్రం శూన్యంగా మారిందని అందరూ చర్చించుకుంటున్నారు.

కలెక్టర్లు మారినా.. కలగానే మినిస్టేడియం

గత కొన్నేళ్ల నుండీ మినీ స్టేడియం ప్రతిపాదన కోసం కాటారం మండల ప్రజలు ప్రతిపాదనలు వినిపిస్తున్నా సంబంధిత జిల్లా కలెక్టర్ లు తూతూ మంత్రంగా స్పందిస్తున్నారని ఆరోపణలు వినబడుతున్నాయి .దీంతో కాటారం లో కలగానే మినీస్టేడియం నిలిచిపోతున్నట్లు జనానికం గుసగుసలాడుతున్నారు.అప్పటి జయశంకర్ భూపాలపల్లి కలెక్టర్ వాసం వెంకటేశ్వర్లు నుండి నేటి రాహుల్శర్మ వరకు మినీ స్టేడియాన్ని పట్టించుకున్నట్లే పట్టించుకుంటున్నారని కానీ కాటారం మినీ స్టేడియానికి ఎందుకు గ్రహణం పట్టుకుందో తేలట్లేదని ప్రజల వాదనలు వినిపిస్తున్నాయి.కలెక్టర్లు వచ్చినట్లే వస్తున్నారని ఆ తర్వాత బదిలీలు అవుతున్నారే తప్పా మినీ స్టేడియాన్ని అస్సలేమి పట్టించుకోవట్లేదని సోషల్ మీడియా ద్వారా ప్రజలు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు.ఈ క్రమంలో మినీ స్టేడియంపై విసిగి వేసారిన కాటారం ప్రజానికం కాటారం సొంత మండల వాస్తవ్యుడైన ఐటీ మినిష్టర్ శ్రీధర్బాబు దృష్టికి తీసుకెళ్లి మినీ స్టేడియం సాకారానికి కృషి చేయాలని కోరనున్నట్లు తెలుస్తోంది.ఐటీ మినిష్టర్ చొరవతోనే మినీ స్టేడియం అవుతుందని ఆ దిశగా కాటారం జనం సంఘటితమై అడుగులు వేయాలని ప్రతి ఒక్కరూ సోషల్ మీడియా వేదికగా చర్చించుకుంటున్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ సత్యశారద

వయోవృద్ధుల వార్డుకు ఓపీ యూనిట్

- పీఎంఎస్ ఎస్ పైకి వయోవృద్ధుల వార్డు
- జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద
- ఎంజీఎం ఆసుపత్రి హెచ్ఓడీలతో సమీక్ష

అక్షర దర్బార్, వరంగల్: రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించటానికి వైద్య సిబ్బంది అంకితభావంతో పనిచేయాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదేశించారు. బుధవారం వరంగల్ జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఎంజీఎం ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ మురళితో కలిసి ఆసుపత్రిలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా రోగులకు మెరుగైన వైద్యం అందించుటకు చేపట్టాల్సిన చర్యలపై సంబంధిత విభాగాల హెచ్ఓడీలతో కలెక్టర్ కులంకషంగా సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎంజీఎం ఆసుపత్రికి ప్రతిరోజు సుమారు 2000 మంది అవుట్ పేషెంట్లు వస్తున్న దృష్ట్యా ఓపీ యూనిట్ ను వయోవృద్ధుల వార్డుకు మార్చాలని, వయోవృద్ధుల వార్డును కాకతీయ మెడికల్ కళాశాలలోని పీఎంఎస్ ఎస్ వై కు మార్చుటకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రస్తుతం ఉన్న ఓపీ వార్డును నవీకరించి రోగులు, అటెండెంట్స్ ల విశ్రాంతి కొరకు ఏర్పాటు చేయాలన్నారు. రోగుల సౌకర్యార్థం ఓపీలో చీటీలు అందించే కౌంటర్ల సంఖ్య పెంచాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో సూపరింటెండెంట్ మురళి, ఆర్ ఎంఓలు శ్రీనివాస్, మురళి, శేషు, రేడియాలజీ బయో కెమిస్ట్రీ, పాథాలజీ, రేడియో థెరపీ, పీడియాట్రిక్స్ తదితర విభాగాల హెచ్ ఓడిలు తదితరులు పాల్గొన్నారు.

సంజయ్ గైక్వాడ్ దిష్టిబొమ్మ దహనం

అక్షర దర్బార్, పరకాల : కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీపై మహారాష్ట్ర ఎమ్మెల్యే సంజయ్ గైక్వాడ్, బీజేపీ నేతలు చేసిన అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ బుధవారం మండలంలోని మాందారిపేట జాతీయ రహదారిపై కాంగ్రెస్ ఆధ్వర్యంలో సంజయ్ గైక్వాడ్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి మాట్లాడుతూ.. రాహుల్ గాంధీపై సంజయ్ గైక్వాడ్ అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. సంజయ్ గైక్వాడ్ ను వెంటనే చట్టసభల నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పరకాల ఏఎంసీ వైస్ చైర్మన్ మారేపల్లి రవీందర్, మాజీ ఎంపీపీ చంద్రప్రకాష్, మాజీ జడ్పిటిసి సభ్యులు చల్లా చక్రపాణి, నాయకులు చిన్నం రవి, దుభాసి కృష్ణమూర్తి, నిమ్మల రమేష్, భాస్కర్, బాసాని శాంత కుమారస్వామి, ప్రపంచ రెడ్డి, రాజు పాల్గొన్నారు.

రోడ్డుపై రాస్తారోకో చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

నియోజకవర్గ సమగ్రాభివృద్ధే లక్ష్యం..

ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

అక్షర దర్బార్, రేగొండ : భూపాలపల్లి నియోజకవర్గం సమగ్ర అభివృద్దే లక్ష్యంగా కృషి చేస్తానని భుపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పేర్కొన్నారు. కొత్తపల్లిగోరి మండల కేంద్రంలో రు.3 కోట్ల వ్యయంతో కొత్తగా నిర్మించనున్న ఎమ్మార్వో, ఎంపీడీవో కార్యాలయ భవన నిర్మాణ పనులకు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ సూదనబోయిన ఓం ప్రకాష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కొత్తపల్లి గోరి మండలాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. మండలంలోని కొత్తపల్లిగోరి, జమ్షెడ్ బేగ్ పేట, సుల్తాన్ పూర్, నిజాంపల్లి, కొత్తపల్లి, కోనరావుపేట గ్రామాల్లో సులేమాన్ గోరిసాహెబ్ భూములకు పట్టాలు ఇవ్వకపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని, త్వరలోనే ఆ సమస్యకు పరిష్కార మార్గం చూపుతానని ఎమ్మెల్యే అన్నారు. కార్యక్రమంలో ఎమ్మార్వో వీరబ్రహ్మం, ఎంపీడీవో గడ్డం రాంప్రసాదరావు, డీఈ దిలీప్ కుమార్, ఏఈ రవికుమార్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఇప్పకాయల నరసయ్య, జిల్లా మార్కెట్ చైర్మన్ గుటోజు కిష్టయ్య, పిఏసీఎస్ చైర్మన్ నడిపెల్లి విజ్జన్ రావు, మాజీ ఎంపీపీ పున్నం లక్ష్మీ రవి, మేకల భిక్షపతి, నాయకులు మోడెం ఉమేష్ గౌడ్, మటికె సంతోష్, పుల్లూరి బాబురావు, పత్తి ప్రభాకర్, నిమ్మల విజేందర్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే గండ్ర

మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ

అక్షర దర్బార్, పరకాల : మహిళలు స్వశక్తితో ఎదగాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. బుధవారం శాయంపేట మండలం కొత్తగట్టు సింగారం గ్రామంలో నేషనల్ అకాడమీ ఆఫ్ కన్ స్ట్రక్షన్, భవన నిర్మాణ కార్మిక సంక్షేమ మండలి సౌజన్యంతో కుట్టు శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు ఎమ్మెల్యే సర్టిఫికెట్లతో పాటు కుట్టు మిషన్లను అందజేశారు.

విద్యుదాఘాతంతో మేక మృతి..

అక్షర దర్బార్, కేసముద్రం : కేసముద్రం మండలం కోరుకొండపల్లి గ్రామంలో విద్యుదాఘాతంతో మేక మృతి చెందింది. గ్రామానికి చెందిన దాసరి వెంకన్నకు చెందిన మేక మంగళవారం మేత కోసం గ్రామంలోని రోడ్డు పక్కన ఉన్న పొదల్లోకి వెళ్లింది. ఈ క్రమంలో రోడ్డు పక్కన ఉన్న ట్రాన్స్ ఫార్మర్ ఎర్త్ వైరుకు తగలడంతో షాకుకు గురైన మేక అక్కడికక్కడే మృతి చెందింది. మేక విలువ రూ.12 వేలు ఉంటుందని ప్రభుత్వం ఆదుకోవాలని బాధితుడు కోరుతున్నాడు. ట్రాన్స్ ఫార్మర్ కిందికి ఉండటంతోనే ప్రమాదం జరిగిందని, ట్రాన్స్ ఫార్మర్ ఎత్తు పెంచి చుట్టూ కంచెను ఏర్పాటు చేయాలని విద్యుత్ అధికారులను ప్రజలు కోరుతున్నారు.

జమిలి ఎన్నికలకు
కేంద్ర కేబినెట్ ఆమోదం

- కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవి వెల్లడి
- శీతాకాల సమావేశాల్లో బిల్లు ప్రవేశపెట్టే ఛాన్స్



అక్షరదర్బార్, ఢిల్లీ:దేశంలో ఒకేసారి ఎన్నికల ప్రతిపాదనకు కేంద్ర కేబినేట్ ఆమోదం తెలిపింది. జమిలి ఎన్నికల సాధ్యాసాధ్యాల పరిశీలనకు ఏర్పాటు చేసిన మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ నేతృత్వంలోని కమిటీ సమర్పించిన నివేదికను కేబినెట్ ఆమోదించింది. ప్రధానమంత్రి నరేంద్రమోదీ అధ్యక్షతన బుధవారం సమావేశమైన మంత్రివర్గం, రామ్‌నాథ్ కోవింద్ కమిటీ ఇచ్చిన నివేదికను పరిశీలించింది. అనంతరం ఆమోదం తెలిపినట్లు కేంద్రమంత్రి అశ్వినీ వైష్టవ్ వెల్లడించారు. దేశంలోని పెద్ద సంఖ్యలో రాజకీయ పార్టీలు జమిలి ఎన్నికల ప్రతిపాదనకు మద్దతు ఇచ్చాయని మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. ఉన్నత స్థాయి సమావేశాల్లో ఆయా పార్టీల నేతలు మరోసారి తమ అభిప్రాయాలు చెబుతారని అన్నారు. జమిలి ఎన్నికలను దేశాన్ని బలోపేతం చేసే అంశంగా వర్ణించారు. మరోవైపు, జమిలి ఎన్నికలకు సంబంధించిన బిల్లును వచ్చే పార్లమెంటు శీతాకాల సమావేశాల్లో ప్రవేశపెట్టే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

ప్రతిపక్షాల్లో అంతర్గత ఒత్తిడి..

అయితే ఖర్గే వ్యాఖ్యలపై కూడా మంత్రి అశ్వినీ వైష్ణవ్ స్పందించారు. జమిలి ఎన్నికల విషయంలో ప్రతిపక్షాలు అంతర్గత ఒత్తిడి ఎదుర్కొంటున్నాయని ఆరోపించారు. 80 శాతానికిపైగా ప్రజలు జమిలి ఎన్నికల వైపు మొగ్గు చూపారని తెలిపారు. ముఖ్యంగా యువత ఆసక్తి కనబరిచారని చెప్పారు. ప్రస్తుత ఎన్డీఏ సర్కారు హయాంలోనే జమిలి ఎన్నికలు అమలుచేసి చూపుతామని కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఇటీవల స్పష్టం చేశారు. గత నెల స్వాతంత్ర్య దినోత్సవం రోజున ప్రధాని మోదీ ఎర్రకోట నుంచి ప్రసంగిస్తూ జమిలి ఎన్నికల గురించి ప్రస్తావించారు. దేశవ్యాప్తంగా ఏటా ఏదోఒక రాష్ట్రంలో ఎన్నికలు జరుగుతున్నాయని తెలిపారు. వీటి ప్రభావం దేశ పురోగతిపై పడుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. దీనినుంచి బయటపడాలంటే జమిలి ఎన్నికలే పరిష్కారమని అన్నారు. ఈ దిశగా అన్ని రాష్ట్రాలు ముందుకురావాలని పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలో ఎన్డీఏ 3.0 సర్కారులోనే జమిలి ఎన్నికలు అమల్లోకి వస్తాయని రాజకీయ వర్గాలు పేర్కొంటున్నాయి. లోక్‌సభ ఎన్నికలకు సంబంధించి బీజేపీ తన మేనిఫెస్టోలో ఇచ్చిన కీలక హామీల్లో జమిలి ఎన్నికలు ఒకటి.

ఆచరణాత్మకం కాదు: ఖర్గే

జమిలి ఎన్నికలు ఆచరణాత్మకం కాదని, ఇది ప్రజలు దృష్టి మరల్చేందుకు చేసే బీజేపీ ప్రయత్నమని అఖిల భారత కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే విమర్శించారు. ఎన్నికలు సమీపిస్తున్నప్పుడు వాస్తవ సమస్యల నుంచి దృష్టిని మరల్చడానికి బీజేపీ ఇలాంటి వాటిని తెరపైకి తెస్తోందని ఆరోపించారు. తమ పార్టీ జమిలి ఎన్నికలకు మద్దతు ఇవ్వడం లేదని తెలిపారు. ప్రజాస్వామ్యంలో జమిలి ఎన్నికలు సరికాదని అభిప్రాయపడ్డారు. ప్రజాస్వామ్యం మనుగడ సాగించాలంటే అవసరమైనప్పుడు ఎన్నికలు నిర్వహించాలని వ్యాఖ్యానించారు ఖర్గే.

వామ్మో బస్టాండ్

- అసాంఘిక కార్యకలాపాలకు అడ్డా మహదేవపూర్ ప్రయాణికుల ప్రాంగణం
- పోలీస్ స్టేషన్ కు కూత వేటు దూరంలోనే చీకటి దందా..
- సాయంత్రం అయితే చాలు ఆకతాయిల సంచారం

అక్షర దర్బార్,మహాదేవపూర్ : మహదేవపూర్ బస్టాండ్ అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారింది. పోలీస్ స్టేషన్ కు కూతవేటు దూరంలో ఉన్న బస్టాండులో చీకటి పడిందంటే చాలు ఆకతాయిలకు అడ్డాగా మారుతోంది. దీంతో నైట్ సర్వీసుల్లో ప్రయాణించే ప్రయాణికులు నానా ఇబ్బందులు పడుతున్నారు. తాగుబోతులు, గంజాయి సేవించే బ్యాచులు బస్టాండ్ లో దర్శనమిస్తున్నారు. కనీసం ఆ వైపు చూసే నాథుడు కూడా కరువయ్యాడు. చీకటి పడితే ఏం జరిగినా మాకేం సంబంధం అన్నట్లు పోలీస్ శాఖ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుండటం పట్ల ప్రయాణికులు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా పోలీసులు పట్టించుకుని నైట్ పెట్రోలింగ్ నిర్వహించాలని కోరారు.

జర్నలిస్ట్ హౌసింగ్, వెల్ఫేర్
కమిటీ రాష్ట్ర కన్వీనర్ గా రమణ

- శుభాకాంక్షలు తెలిపిన జర్నలిస్టులు

అక్షర దర్బార్, హనుమకొండ:
ఐజెయు అనుబంధ తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టుల సంఘం(టీయూడబ్ల్యూజే) జర్నలిస్ట్ హౌసింగ్, వెల్ఫేర్ కమిటీ రాష్ట్ర కన్వీనర్ గా వల్లాల వెంకటరమణ నియమితులయ్యారు. ఈ మేరకు సంఘం రాష్ట్ర అధ్యక్షులు విరహత్ అలీ ప్రకటించారు. హనుమకొండ జిల్లా శాయంపేట మండలం కొప్పుల గ్రామానికి చెందిన రమణ మూడు దశాబ్దాలకు పైగా జర్నలిజం వృత్తిలో కొనసాగుతున్నారు. జర్నలిస్టు సంఘంలో గతంలో ఉమ్మడి జిల్లా కార్యవర్గ సభ్యులుగా, సంయుక్త కార్యదర్శిగా, కోశాధికారిగా, నాలుగుసార్లు ప్రధాన కార్యదర్శిగా, రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా, జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షునిగా పనిచేసారు. వివిధ పత్రికల్లో, మీడియాలో పనిచేసిన రమణ ప్రస్తుతం మన తెలంగాణ దినపత్రిక ప్రత్యేక ప్రతినిధిగా కొనసాగుతున్నారు. తనను రాష్ట్ర కన్వీనర్ గా నియమించడం పట్ల మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాసరెడ్డి, సంఘం రాష్ట్ర అధ్యక్షుడు విరహత్ అలీ, ప్రధాన కార్యదర్శి రాంనారాయణ, ఇతర యూనియన్ పెద్దలకు రమణ కృతజ్ఞతలు తెలిపారు. మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, యూనియన్ పెద్దల సహకారంతో జర్నలిస్టుల హౌసింగ్, సంక్షేమానికి పాటుపడతానని తెలిపారు. రమణకు వివిధ సంఘాల బాధ్యులు, సీనియర్ జర్నలిస్టులు శుభాకాంక్షలు తెలిపారు.

మరమ్మతు పనులు చేపడుతున్న అధికారులు

పెద్ద చెరువు కట్టపై
గుంతల పూడ్చివేత

అక్షర దర్బార్, పరకాల : నడికూడ మండల కేంద్రంలోని పెద్ద చెరువు గతేడాది భారీ వర్షాల వల్ల కట్ట గండి పడింది. దీంతో చెరువు కట్టపై రాకపోకలు ఇబ్బంది ఏర్పడడంతో బుధవారం మాజీ సర్పంచ్ పూర రవీందర్ రావు ఆధ్వర్యంలో ఇరిగేషన్ ఏఈ హారిక, కాంట్రాక్టర్ కుమార్ కట్టపై ఏర్పడిన గుంతలను పూడ్చివేయించారు.

నివాళులర్పిస్తున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి

మృతుడి కుటుంబానికి
పరామర్శ..

అక్షర దర్బార్,తొర్రూరు: మండలంలోని అమ్మాపురం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ముద్దం వీరారెడ్డి తాత స్వాతంత్ర సమరయోధుడు ముద్దం చెన్నకృష్ణారెడ్డి ఇటీవల మృతి చెందగా, బుధవారం దశదినకర్మకు మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు హాజరై నివాళులర్పించారు. అనంతరం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు. మాజీమంత్రి వెంట సీనియర్ నాయకుడు డాక్టర్ పొనుగోటి సోమేశ్వరరావు, మాజీ ఎంపీపీ తూర్పాటి చిన్న అంజయ్య, మాజీ జెడ్పీటీసీ మంగళపల్లి శ్రీనివాస్, పట్టణ, మండల ప్రధాన కార్యదర్శులు నలమాస ప్రమోద్, కుర్ర శ్రీనివాస్, వర్కింగ్ ప్రెసిడెంట్ అనుమాండ్ల ప్రదీప్ రెడ్డి ఉన్నారు.

143 లక్షల టన్నులు టార్గెట్

- ఖరీఫ్ ధాన్యం కొనుగోలుకు ప్రణాళిక సిద్ధం చేయాలి
- రాష్ట్ర సివిల్ సప్లైస్ ప్రిన్సిపల్ సెక్రటరీ డీఎస్ చౌహన్‌ఆదేశాలు

వీడియో కాన్ఫరెన్స్ లో ప్రిన్సిపల్ సెక్రటరీ చౌహాన్

అక్షరదర్బార్, జనగామ: రాష్ట్రంలో 143 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం ఉత్పత్తి అంచనా వేయడం జరిగిందని, 89 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కొనుగోలు చేయాల్సి ఉందని రాష్ట్ర సివిల్ సప్లైస్ ప్రిన్సిపల్ సెక్రెటరీ డీఎస్ చౌహన్ అన్నారు. ఈ నేపథ్యంలో జిల్లా స్థాయి అధికారులు ధాన్యం కొనుగోళ్ళకు ముందస్తు ప్రణాళిక రూపొందించుకోవాలని ఆదేశించారు. బుధవారం హైదరాబాద్ నుండి ఖరీఫ్ ధాన్యం కొనుగోలు ప్రణాళికపై రాష్ట్రంలోని జిల్లా అదనపు కలెక్టర్లు, సంబంధిత ధాన్యం కొనుగోలు అధికారులు, సివిల్ సప్లైస్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆయన తగు సలహాలు సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ సెక్రటరీ మాట్లాడుతూ... ధాన్యం కొనుగోళ్ళకు కావలసిన గన్ని బ్యాగులు సిద్ధంగా ఉంచుకోవాలని, రైతులకు ఇబ్బందులు కలుగకుండా ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. ధాన్యం కొనుగోలుకు సరిపడ టార్పాలిన్ లు, తేమ శాతాన్ని గుర్తించే మాయిచ్చర్ మిషన్ లు, వెయింగ్ మిషన్ లు సిద్ధం చేసుకుంటూ, ధాన్యం నిల్వలకు సామర్థ్యం గల గోదాంలను ముందుగానే గుర్తించాలని, వాతావరణం దృష్టిలో పెట్టుకుని తగిన భద్రత ఉన్నచోటనే కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని సూచించారు.. కొనుగోలు కేంద్రాల నిర్వహణ విధులు కేటాయించే సిబ్బందికి సన్న రకం ధాన్యంను గుర్తించేందుకు శిక్షణ ఇప్పించాలన్నారు. జనగామ జిల్లా నుంచి వీసీలో పాల్గొన్న అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్ సింగ్ వివరిస్తూ... జిల్లాలో 4,74,950 మెట్రిక్ టన్నుల ధాన్యం ఉత్పతి అవుతుందని అంచనా వేశామని, 2లక్షల 5వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలుకు 180 కేంద్రాలు ఏర్పాటు చేయవలసి ఉందన్నారు. 51 లక్షల గన్ని బ్యాగులు అవసరమున్నందున ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని, సుమారు 60 మిల్లులు పాల్గొననున్నాయని తెలిపారు.